జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 13 | ఏప్రిల్ | 2025 ◆ పేజీలు : 5



# భద్రాద్రితో విడదీయరాని బంధం వనజీవి రామయ్యది

- గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్న భద్రాద్రివాసులు



**భద్రాచలం, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి :** పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం పర్యావరణ ప్రేమికులకు తీరని లోటని, భద్రాద్రి వాసులతో రామయ్యది విడదీయని బంధమని

మిగతా 2 లో...



# సంత భూమి... ఆక్రమణ జరిగిందా..?

## సంత స్థలానికి సరిహద్దు ఎక్కడ..?

**టేకులపల్లి, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలంలోని ప్రతి శనివారం వారపు సంత జరుగుతూ ఉంటుంది. దీనికోసం టేకులపల్లి మండల ప్రజలు, అప్పటి సర్పంచ్ బానోతు రామా సమక్షంలో రెండు ఎకరాల ఆరు గంటల భూమిని కొనుగోలు చేశారని గ్రామ ప్రజలు చెబుతున్నారు. అయితే కొన్నటువంటి భూమి మొత్తం ఉందా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు ఎప్పుడైనా సంత భూమి కొనుగోలు చేసినట్లు తెలుసా.. ఎప్పుడైనా కొలిపించారా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరికొందరు ఈ సంత భూమి ఆక్రమణ జరిగిందని గ్రామ ప్రజల వద్ద నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ భూమి ఆక్రమణ జరిగిందా లేదా అని అధికారులు సర్వే జరిపి కొలతలు జరిపి, సరిహద్దులు నిర్ణయించి, కాంపౌండ్ వాల్ కట్టించగలరని గ్రామ ప్రజలు కోరారు. రాజకీయల ప్రమేయాలు లేకుండా సంత భూమిని ఎక్కడికి అక్కడ పకడ్బందీగా హద్దులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎలాగైనా ఆక్రమించి మా భూమి అనిపించుకునేలా చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. సొంత భూమి చాలా ప్లేస్ ఉండంగా ఈ సంత రోడ్డు మీద జరపడం, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడం ఏమిటని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంత భూమిని కాపాడండి. ఆక్రమణలకు గురికాకుండా చేయండి. ట్రాఫిక్ కి అంతరాయం కలిగించకుండా వారపు సంతను సజావుగా నిర్వహించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



# పాల్వంచస్క్రాప్ దుకాణంలో అగ్ని ప్రమాదం

- ప్రమాదంలో పది కార్లు దగ్ధం

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 12 , ప్రజాజ్యోతి :** పాల్వంచ మునిసిపాలిటీ పరిధిలోని తెలంగాణ నగర సమీపంలో ఉన్న ఒక స్క్రాప్ దుకాణంలో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తెలంగాణ నగర్ లోని ములకలపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న బికే నాయుడుకు సంబంధించిన స్క్రాప్ దుకాణంలో గ్యాస్ కట్టర్లు స్క్రాప్ కు వచ్చిన కార్లను గ్యాస్ కట్ తో కట్ చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో స్క్రాప్ దుకాణానికి వచ్చిన సుమారు పది కారులు దగ్ధమయ్యాయి. మంటలు వ్యాపించడంతో స్క్రాప్ యజమాని ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించగా స్పందించిన ఫైర్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. స్క్రాప్ దుకాణంలో ఉన్న కార్లతోపాటు మరికొంత ప్లాస్టిక్ సామాగ్రి తో పాటు మరికొన్ని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. స్క్రాప్ దుకాణంలో పనిచేస్తున్న సిబ్బంది కి మాత్రం

మిగతా 2 లో...



# భారీగా నిషేధిత గంజాయి స్వాధీనం

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి):** వాహన తనిఖీల్లో భాగంగా లారీలో తరలిస్తున్న సుమారు ఏడు క్వింటాల నిషేధిత గంజాయిని శనివారం కొత్తగూడెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా శేషగిరినగర్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో అనుమానాస్పదంగా వెళుతున్న లారీని ఆపి తనిఖీ చేయగా అందులో 727.360 కిలోల నిషేధిత గంజాయిని పోలీసులు గుర్తించడం జరిగింది. పట్టుబడిన గంజాయి విలువ సుమారుగా 3,68,68,000/- రూపాయల ఉన్నట్లు సమాచారం. లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారు చింతూరు మండలంలోని తులసిపాక గ్రామ ఆటవీ ప్రాంతం నుండి భద్రాచలం, ఖమ్మం, హైదరాబాద్ మీదుగా ఆగ్రాకు నిషేధిత గంజాయిని తరలిస్తున్నారని పోలీసులు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన, కొనుగోలు చేసిన వ్యక్తులు, రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసే అట్టి రవాణాకు ఉపయోగించిన లారీను, మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. పట్టుబడిన ఇద్దరూ వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగింది. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కొత్తగూడెం 1టౌన్ సీఐ కరుణాకర్, ఎస్సై విజయ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బందిని ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# పాల్వంచలో రూ. 29 లక్షలు విలువచేసే గంజాయి పట్టివేత



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:** ధనార్జనే ధ్యేయంగా గుట్టుచప్పుడుగా అక్రమంగా గంజాయి వ్యాపారం చేస్తున్న ముఠాను శనివారం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు పాల్వంచ ఎక్సైజ్ సీఐ ప్రసాద్ తెలిపిన ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. మహారాష్ట్ర కు చెందిన సాగర్ హరిదాస్ దొబ్లే, నీలేష్, కిషోర్లు ముఠాగా ఏర్పడి గత కొన్ని సంవత్సరాలుగా గంజాయి వ్యాపారం చేస్తుండే వారన్నారు. వీరు గంజాయిని ఒరిస్సా లోని మల్కా నగిరిలో కొనుగోలు చేసి కారులో అమర్చి ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ మీదుగా భద్రాచలం పాల్వంచ మీదుగా పూణేకు గుట్టు చప్పుడు కాకుండా తరలించి అధిక సొమ్ము చేసుకోవాలనే ఉద్దేశంతో పాల్వంచ మీదుగా వెళుతున్న క్రమంలో పక్క సమాచారం అందుకున్న ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ గణేష్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టణంలోని బీసీ ఎం రోడ్లో వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భద్రాచలం నుండి వస్తున్న వాహనాన్ని నిలిపి తనిఖీ చేయగా కారులో సుమారు 29 లక్షల విలువచేసే 52 కేజీల గంజాయి ఉండటంతో వాహనాన్ని, గంజాయి తరలిస్తున్న నిందితులను అదుపులోకి తీసుకొని స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్కు తరలించారు. గంజాయితో పాటు నిందితుల నుండి విలువైన సెల్ ఫోన్లు, మహేంద్ర కారు, మరికొన్ని విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. గంజాయితోపాటు స్వాధీనం చేసుకున్న వస్తువులు కలిపి సుమారు 50 లక్షల వరకు విలువ ఉంటుందని సీఐ తెలిపారు . పట్టుబడిన నిందితులను కోర్టులో హాజరు పరిచి కేసు నమోదు చేస్తున్నట్లు వారు తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ గణేష్ ఆదేశాల మేరకు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని కాపుకాసి పట్టుకున్న ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ సంకరి రమేష్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ బాలు, సుధీర్, వెంకటేష్, విజయ్ కుమార్, ఉపేందర్లు పట్టుకోగా వీరిని తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి వి.వి కమలహాసన్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసి జనార్దన్ రెడ్డి, ఏ ఎస్ తిరుపతి, ఏసి గణేష్లు అభినందించారు.

## అగ్నిప్రమాద బాధితులకు బిఆర్ఎస్ పార్టీ ఆర్థిక సహాయం



**ములకలపల్లి, ఏప్రిల్ 12, ప్రజా జ్యోతి:** మండలంలోని రామచంద్రపురం గ్రామంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో ఇటీవల ఇల్లు దగ్ధమైన బల్దా అరుణమ్మ కుటుంబానికి అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి, స్థానిక నాయకులు రామచంద్రాపురం గ్రామం లోని అరుణమ్మ ఇంటికి వెళ్లి పరామర్శించారు. పార్టీ తరుపున 26 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు భారత రాంబాబు, కుమ్మరి రాంబాబు, అచ్చన కృష్ణారావు, రొంటి నాగేశ్వరరావు, చిన్నం సుధాకర్, భారత నాగేశ్వరరావు, రసాపుత్ర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లీటర్ల నాటు సారా పట్టివేత

- **రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**
- **ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు**

**చర్ల, ఏప్రిల్ 12,ప్రజాజ్యోతి :** రెండు ద్విచక్రవాహనలపై 26 లీటర్ల నాటు సారాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆదుపులోకి తీసుకున్న సంఘటన చర్ల మండలంలో చోటుచేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్సై ఆధ్వర్యం లో శనివారం చర్ల మండలంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా వస్తున్నహీరో షైన్, టీవీఎస్ ఎక్సెల్ వాహనాలపై అనుమానం వచ్చి క్షుణ్ణంగా తనిఖీ చేయగా వారి వద్ద ప్రభుత్వ నిషేధిత నాటుసార ఉన్నట్టు గుర్తించి రెండు ద్విచక్ర వాహనాలు నాటుసారా, స్వాధీన పరుచుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్సై తెలిపారు.ఈ తనిఖీలలో డిటిఎఫ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, వెంకటనారాయణ, సుమంత్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రితో విడదీయరాని బంధం వనజీవి రామయ్యది

(మొదటి పేజీ తరువాయి...)

గ్రీన్ భద్రాద్రి సభ్యులు పేర్కొంటున్నారు. ఆయనతో కలిసి పలుమార్లు మొక్కలు నాటడం ఆయన ఆశీర్వాదం తీసుకునే భాగ్యం కగలడం అదృష్టమని, భద్రాచలం ఛాంబర్ అఫ్ కామర్స్ కార్యదర్శి కంభంపాటి సురేష్, గ్రీన్ భద్రాద్రి నిర్వాహకులు గాదె మాధవరెడ్డి పేర్కొన్నారు . తన నడకతోనే లక్షల మందికి చెట్లు ఉనికిపై మమకారం కలిగించిన యోధుడు ఆయనని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నామని అన్నారు. రామయ్య అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించి ఆయనను గౌరవించాలని కోరారు.

## బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాద్రి క్రీడాకారులు ఎంపిక

- **సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి**



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి :**ఖమ్మంలో నిర్వహించే బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు ఎంపికైనట్లు జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ నెల 13 తేదిన జరిగే బెంచ్ ప్రెస్ పోటీలకు 12 మంది క్రీడాకారులు, ఒక క్రీడాకారుని ఎంపికైనట్టు, ఈ ఎంపికైన క్రీడా కారులు గతంలో కూడా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో కూడా సత్తా చాటినట్లు జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు.

## భద్రాద్రి లో గావ్ చలో... బస్తీ చలో కార్యక్రమం

- **బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా**



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణం లోని 17వ వార్డులో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలను కలుసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రేషన్ షాపు వారిని హెచ్చరించారు. తక్షణమే బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రజలను కలుసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.రేషన్ షాపు వద్ద గరీబ్ అన్నా కళ్యాణ్ యోజన పథకానికి సంబంధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోతో కూడిన బోర్డును ఏర్పాటుచేశారు. రేషన్ షాపు వారిని హెచ్చరించి తక్షణమే బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ధర్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి గరీబ్ అన్నా కళ్యాణ్ యోజన ద్వారా నెలకు 5 కేజీల ఉచిత బియ్యాన్ని సరఫరా చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి, దేశవ్యాప్తంగా 85 కోట్ల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. కేంద్రం ఒక్కో కేజీకి రూ. 40 రూపాయలు ఖర్చు చేస్తుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కేజీ సన్న బియ్యం మాత్రమే ఇస్తూ,తమ ప్రభుత్వం ద్వారా ఇస్తున్నామని ప్రచారం చేసుకోవటం సరికాదని అన్నారు.రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి ఫోటోను కూడా పెట్టకుండా, రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోను పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇంచార్జి సీనియర్ నాయకులు మునిశెట్టి రామ్ మోహన్ రావు, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నాయకులు మునిశెట్టి నిఖిల్, అన్నం హరీష్, అన్నం సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచస్క్రాప్ దుకాణంలో అగ్ని ప్రమాదం





(మొదటి పేజీ తరువాయి...)

ఎలాంటి ప్రాణహాని జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ఇదిలా ఉండగా ప్రధాన రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా కుప్పలు తెప్పలుగా స్క్రాప్ దుకాణాలు నడుపుతున్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండానే కనీసం ఫైర్ పర్మిషన్ కూడా లేకుండా దుకాణాలు నివాసాల నడుమ నడుపుతూ ఉండటంతో స్థానిక ప్రజలు అనేకమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో స్టాప్ దుకాణ యజమానులు రెచ్చిపోతున్నారని పలువురు ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని మరిన్ని ప్రమాదాలు సంభవించకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలి ఎమ్మెల్యే జారె





**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 12, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండలకేంద్రంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయాన్ని ఎమ్మెల్యే జారె ఆది నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పురోహితులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందించారు. అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రాజ్యాంగ రూపకర్తలను, స్వాతంత్రసమరయోధు లను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చిన్నచూపు చూస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న తరుణంలో పేద, మధ్యతరగతి ప్రజలు వారి హక్కులను పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ. కాంగ్రెస్ అధిష్టానం పార్టీ పెద్దలు, దేశ ప్రజలకు అండగా ఉండి వారి హక్కులను కాపాడటం కోసం జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమానికి నాంది పలికరన్నారు. ప్రజలలో చైతన్యం కల్పించాడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు,వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు జై బాపు జై భీమ్ జై సంవిధన్ లో భాగస్వామ్యమై దేశ ప్రజలను కాపాడాలన్నారు. అలాగే బుచ్చన్నగూడెం గ్రామంలో రాచకొండ రవి కుమార్తె వివాహం సందర్భంగా ప్రధాన వేడుకకు హాజరై నూతన వధువుని ఆశీర్వదించారు. అనంతరం నామవరం గ్రామంలో మిడియం బుల్లయ్య, రమణ దంపతుల కుమారుడు అనిల్– శ్రావణి ల వివాహ మహోత్సవంలో పాల్గొని నవ దంపతులను దీవించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాద్రి క్రీడాకారులు ఎంపిక

- సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి :** ఖమ్మంలో నిర్వహించే బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు ఎంపికైనట్లు జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ నెల 13 తేదిన జరిగే బెంచ్ ప్రెస్ పోటీలకు 12 మంది క్రీడాకారులు, ఒక క్రీడాకారుని ఎంపికైనట్టు, ఈ ఎంపికైన క్రీడాకారులు గతంలో కూడా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో కూడా సత్తా చాటినట్లు జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు.

## రామ భక్తురాలిపై దూసుకెళ్లిన కారు



- భక్తురాలి చేతికి, చెవికి తీవ్ర గాయాలు, వైద్యశాలలో చికిత్స
- భక్తుల రద్దీని గాలి కొదిలేసిన దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది

**భద్రాచలం, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి :** భద్రాచలం దేవస్థానం అధికారుల పర్యవేక్షణ, సెక్యూరిటీ సిబ్బంది లోపం కారణంగా ఓ భక్తురాలు ప్రాణపాయం నుంచి బయటపడింది. శనివారం లడ్డూ ప్రసాద విక్రయించే కౌంట రుకు సమీపంలో నిద్రిస్తున్న కరీంనగర్ జిల్లాకు చెందిన భక్తురాలిపై నుంచి కాకినాడకు చెందిన ఓ వ్యక్తి కారు వెళ్లడంతో చేతికి, చెవికి తీవ్ర గాయాల య్యాయి. అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు ఆమెను భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. భక్తుల రద్దీని పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకుండా సెక్యూరిటీ సిబ్బంది అలసత్వం తోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందుని భక్తులు వాపోతున్నారు. లడ్డూ కౌం టరు సమీపంలోకి కార్లు రాకుండా నిషేదం ఉన్నప్పటికీ కొంత మంది తమ వాహనాలను రామాలయం వరకు తీసుకొస్తుంటారు. ఈ క్రమంలోనే నిరు పేద భక్తురాలి ప్రాణపాయంలో పడింది. కాగా వరుస సెలవు దినాలు కావ డంతో భక్తుల రద్దీ అధికంగా ఉన్నప్పటికీ ఆలయ అధికారులు తగిన ముం దస్తు చర్యలు చేపట్టకపోవడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని భక్తులు విమర్శిస్తు న్నారు. ఆలయ ఉన్నతాధికారులు పలువురు హైదరాబా ద్లో లడ్డూ ప్రసాదాలు అందజేసేందుకు వెళ్లడంతో ఇక్కడ విధులు పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేద్దాం

- ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



**ఇల్లెందు, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి :** ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభను అందరం కలిసి వెళ్లి జయప్రదం చేద్దామని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కోరారు. కరెంట్ ఆఫీస్ ఏరియాలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ మండల సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలోకి అడుగెడుతున్న సందర్భంగా వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు దండుగా కలిసి రావాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఈ సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగల రాజేందర్, సీనియర్ నాయకులు ఎస్. రంగనాథ్, పరుచూరి వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్లు జేకే శ్రీనివాస్, తోట లలిత శారదా, సంద బిందు, చీమల సుజాత, వాంకుడోత్ తార, నాయకులు శీలం రమేష్, నెమలి ధనలక్ష్మి , చిలువేరు సత్యనారాయణ, సంద ప్రవీణ్, కడకంచి వీరస్వామి, దేవీలాల్ నాయక్, దాస్యం ప్రమోద్ కుమార్, ఖమ్మంపాటి రేణుక, అబ్దుల్ నభి, గిన్నారపు రాజేష్, సురేష్ నాయక్, వల్లాల మంగమ్మ, పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- ఏరియా జియం వీసం కృష్ణయ్య



**ఇల్లందు, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏరియా జియం వీసం కృష్ణయ్య అన్నారు. శనివారం స్థానిక జియం కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో ఏప్రిల్ 14న డా.బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని జెకె కాలనీ బస్ స్టాప్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ ఆర్.వి నరసింహారాజు, డిజిఎం (పర్సనల్) జీవి. మోహనరావు, డీజీఎం వర్క్ షాప్ నాగరాజు నాయక్, డివై ఎస్ఇ (సివిల్) వెంకటేశం, ఎస్సీ లైజనింగ్ అధికారి కె. శ్రీనివాసరావు, ఎస్టి లైజనింగ్ అధికారి ఉండం బ్రహ్మం, ఎస్సీ–ఎస్టీ అసోసియేషన్ కమిటి సభ్యులు వి. కిషన్, బి. రామారావు, బి. శ్రీనివాస్, ఎల్. ఈర్య, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కె ముక్తార్ పాషా స్తూపం ఆవిష్కరణ

- బహిరంగ సభ, ర్యాలీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు

**టేకులపల్లి, ఏప్రిల్ 12,ప్రజాజ్యోతి :** ఇటీవల మృతిచెందిన సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు అమరుడు ఎస్.కె ముక్తార్ పాషా స్మారక స్తూపం స్వస్థలమైన బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో 15వ తేదీ ఉదయం 10 గంటలకు ఆవిష్కరిస్తారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ముఖ్య నాయకులు తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీకి వన్నె తెచ్చిన నాయకుడు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేటటువంటి నాయకుడు. వేలాది మంది గిరిజన ప్రాంత ప్రజలు బడుగు బలహీన వర్గాల కోసం అస్తమించే వరకు అలుపెరగని పోరాటం యోధుడు . కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు అన్న అంటే వెన్నంటే ఉండేవాడు నాయకుడు ఎస్.కె ముక్తార్ పాషా . ఈ నాయకుడు పేద ప్రజల కోసం ఉద్యమాలలో లాఠీలకు తూటాలకు ఎదురుండి ఎన్నో భూ పోరాటాలు కార్మిక కర్షక పోరాటాల నిర్వహించి తగిన ఫలాలను అందించిన నాయకుడు ముక్తార్ పాషా అని చెప్పుకుంటారు. నిలువ నీడలేని పేద ప్రజలకు ఉండడానికి ఇల్లు పక్కా ఇల్లు వచ్చేదాకా పోరాటాలు చేసి ఇళ్లను మంజూరు చేసే విధంగా పోరాటాలు నిర్వహించారు. అట్టి మహా నాయకుడి స్థూపం ఆవిష్కరణకు వేలాదిమంది పార్టీ నాయకులు, కార్యకర్తల అభిమానులు పాల్గొనాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌని ఐలయ్య,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి యస్. వెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు ఆవునూరి మధు, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. గోవర్ధన్ ,న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, వి. సంధ్య, పివోడబ్ల్యు జాతీయ నాయకురాలు, ఎమ్. శ్రీనివాస్, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.అనురాధ, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎమ్. ఏసు, టైల్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు మండల వెంకన్న, ఏఐకెఎమ్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బండారి ఐలయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు, జె. సీతారామయ్య,ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మోకాళ్ళ మురళీక్రిష్ణ, పార్టీ రాష్ట్రనాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర నాయకులు ముక్తి సత్యం, మాజీ ఎంపీపీ తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు, టైల్స్ ఫెడరేషన్ జాతీయ నాయకులు ఏపూరి వీరభద్రం, ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎమ్.డి. రాసుద్దీన్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారని పార్టీ నాయకులు తెలిపారు.



## గుడిసె వాసులకు సింగరేణి త్రాగు నీరు సరఫరా చేయాలి

- సీపీఎం నాయకులు అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్



**ఇల్లందు, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి :** సిఎస్పీ బస్తీ శివారు దేవులపల్లి యాకయ్య నగర్ గుడిసె వాసులకు సింగరేణి త్రాగు నీరు సరఫరా చేయాలని సీపీఎం నాయకులు అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్ లు డిమాండ్ చేశారు. శనివారం సింగరేణి జియం ఆఫీసు ముందు ధర్నా నిర్వహించిన అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జియం వీసం. కృష్ణయ్యకు అందజేశారు. ఈ సందర్బంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ సిఎస్పీ బస్తీ శివారు దేవులపల్లి యాకయ్య నగర్ గుడిసె వాసులకు సింగరేణి లైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, వజ్జ సురేష్, వీరభద్రం, వీరస్వామి, సంతోష, కోటమ్మ, నీలారాణి, హబీబున్నిసా, జ్యోతి, భవాని, రసూల్ బీ, విజయ, హుస్సేన్ పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా అలకుంట రాజేందర్ బాధ్యతల స్వీకరణ



**టేకులపల్లి, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలం పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్‌గా అలకుంట రాజేందర్ శనివారం బాధ్యతలు స్వీకరించి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తాటిపాముల సురేష్‌ను మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడు తూ మండలంలో శాంతిభద్ర తల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నూతన ఎస్ఐని పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## బొమ్మనపల్లి పాఠశాలను సందర్శించిన డి ఈ, ఎంఈవో

- వంటశాల పునర్నిర్మాణానికి తక్షణ చర్యలు ప్రారంభం





**టేకులపల్లి, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి :** మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిన్న జరిగిన వంటశాల ప్రమాదంలో వంటమనిషి గాయపడటం ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్లాబు పడిపోవడంతో అధికారులు వెంటనే స్పందించి తక్షణ చర్యలు చేపట్టారు. శనివారం విద్య మౌలిక వసతులు అభివృద్ధి ఇంజనీరింగ్ విభాగం జిల్లా అధికారి డి. ఈ నాగేశ్వర చారి, ఏఈ యూసుఫ్ అలీ, ఎంఈఓ జగన్ లు పాఠశాలను సంద ర్శించి స్లాబ్ దెబ్బ తిన్న వంటగదిని పరిశీలించారు. వెంటనే పునర్నిర్మాణ పనులను చేపట్టారు. త్వరితగతిన వంటశాలను పునర్నిర్మాణం పూర్తి చేయా లని ఆదేశించి, శనివారం పనులకు శ్రీకారం చుట్టారు. సంబంధిత జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ పనులు ప్రారంభమయ్యాయి.

## అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపహాడ్,ఏప్రిల్ 12, ప్రజా జ్యోతి :** అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని కృష్ణసాగర్, లక్ష్మీపురం గ్రామాల్లో సుమారు 25 లక్షల ఐటిసి సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన నూతన బస్ షెల్టర్, అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అంగ న్వాడి పరిసర ప్రాంతంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి స్టాఫ్ నర్స్ లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, సిడిపిఓ రేవతి, ఐటిసి అడ్మినిస్ట్రేటివ్ చంగల్ రావు, సెక్రటరీ బాలయ్య, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్టియూసి నాయకులు హరిప్రసాద్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు నాగమణి, బోడ దివ్య, నాయకులు మహమ్మద్ ఖాన్, కైపు శ్రీనివాసరెడ్డి, భజన సతీష్, ప్రసాద్, బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్పూర్తికి విఘాతం కలిగిస్తున్న మోదీ ప్రభుత్వం

- అధికారం కోసం కుల, మతాలను వాడుకుంటూ ప్రజల ఐక్యతను విచ్చిన్నం చేస్తున బీజేపీ
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం




**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 12, ప్రజా జ్యోతి :** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం –దేశాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో షాహిద్ భగత్ సింగ్ వర్ధంతి నుండి అంబేద్కర్ జయంతి వరకు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపులో భాగంగా సీపీఐ ఆధ్వర్యంలో శనివారం పాల్వంచలో నిరసన తెలిపారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ నుండి నిరసన ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ మూడోవ సారీ అధికారం చేపట్టిన రోజు నుంచి రాజ్యాంగ స్పూర్తికి విఘాతం కలిగించే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లాంటి అనేక మంది యువకులు, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారునీ. కులం, మతం కన్నా దేశం మిన్న అని భావించారు. కాని నేటి పాలకులు అధికారం కోసం కులాన్ని, మతాన్ని వాడుకొంటూ ప్రజల ఐక్యతను విచ్చిన్నం చేస్తున్నారని అన్నారు. 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ చట్ట సవరణ లాంటి విషయంలో అందరినీ విశ్వాసంలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చట్టాలు చేస్తూ మైనార్టీలను అభద్రతాభావానికి గురిచేస్తున్నారునీ, దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయినీ, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తు నిర్బంధాలకు గురిచేస్తున్నారు విమర్శించారు. సిబిఐ, ఇ.డి, ఎలక్షన్ కమీషన్ తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగపరుస్తూ ప్రతిపక్షాలను లొంగదీసుకోవడానికి వీటిని ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ, రాష్ట్రాల హక్కులను హరించి వేస్తూ, గవర్నర్ల జోక్యం పెరిగి, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు ఆరోపించారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి 10 ఏండ్ల కాలంలో కొత్త ఉద్యోగాలు ఇవ్వక పోగా ఉన్న ఉద్యోగాలను తీసివేస్తున్నారు విమర్శించారు. దేశంలో రోజురోజుకు దళితులు, ఆదివాసీలు, బలహీనవర్గాలపై దాడులు, మహిళలపై లైంగిక దాడులు, మైనారిటీలపై దాడులు పెరిగిపోతున్నాయని వీటికి కారణం కేంద్ర ప్రభుత్వ మతతత్వ ఆలోచనలేనని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడులకు తలొగ్గి దేశ సార్వభౌమత్వాన్ని మంటకలుపుతున్నారునీ, దేశంలోని సహజవనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు దారాదత్తం చేస్తున్నారునీ అన్నారు. రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు కనీస మద్దతుల ధరల గ్యారెంటీ చట్టం తీసుకొని రాకుండా వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొని వస్తున్నారునీ, నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యను కార్పొరేటీకరణ, కాషాయీకరణ కుట్రలు చేస్తున్నారని, పోరాడి సాధించుకొన్న కార్మికుల హక్కులను హరించే విధంగా 4 లేబర్ కోడ్లు తెచ్చి కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారునీ అన్నారు. ఈ తరుణంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబభిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ , సిపిఐ ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, చెన్నయ్య, మడుపు ఉపేంద్ర చారి, వైఎస్ గిరి, వేములపల్లి శ్రీను, ఎస్ ఏ రెహమాన్, బీవీ సత్యనారాయణ, కోరే కృష్ణ, కాసర్ల రామారావు, వర్క్ అజిత్, బిక్కులాల్, కొంగర అప్పారావు, అమృతరావు, ఆదినారాయణ, దామిరెడ్డి క్రాంతి పర్వీన్, లక్షి , వెంకన్న, రమేష్, ఎర్రగడ్డ ప్రభాకర్, జి రవి, అల్లి వెంకటేశ్వర్లు, బిల్లా రంగయ్య, గోపి, కరీం, నాయుడు, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో వైభవంగా చండీహోమం



**పాల్వంచ (రూరల్), ఏప్రిల్ 12, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు "చండీహోమం" శనివారం నాడు దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో నిర్వహించడం జరిగినది. ముందుగా మేళ తాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడినది.ఈ హోమంలో 25 మంది దంపతులు ఒక్కొక్కరు రూ. 2516/– రుసుము చెల్లించి చండీహోమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహోమంలో పాల్గొన్నవారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందచేసినారు. చండీహోమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ చేశారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న కోనేరు సత్యనారాయణ (చిన్ని)




**పాల్వంచ(రూరల్ ), ఏప్రిల్ 12,ప్రజా జ్యోతి :** పాల్వంచ మండలం కేశవపురం –జగన్నాధపురం వెలసియున్న పెద్దమ్మతల్లి దేవాలయం, శివాలయం లో కోనేరు సత్యనారాయణ (చిన్ని) దంపతులు అభిషేకము, పూజ కార్యక్రమాలు చేశారు. శివాలయము విగ్రహ ప్రతిష్ట తర్వాత మొట్టమొదటిసారిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ దంపతులు పెద్దమ్మ తల్లి దేవాలయం శివాలయంలో అభిషేక కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పాలనలో రాష్ట్రము సుభిక్షంగా ఉండాలని ప్రజలందరికీ మేలు జరగాలని స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ధర్మపురి ప్రసాద్, షేక్ బడే, బూరుగడ్డ బాబు, మునిగంటి రమణ, మాలో చంద్రు తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా... సంతలో

- సామాన్యుడిగా ప్రజలతో కలిసి తిరిగి నిత్యావసరాలను కొనుగోలు చేసిన ఎమ్మెల్యే జారే





**ములకలపల్లి, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:** మండలంలోని జగన్నాధపురం గ్రామంలో జరిగే వారాంతపు సంతలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సందడి చేశారు. శనివారం మండలంలో జరిగిన సమావేశాన్ని ముగించుకొని గండుగులపల్లి వెళుతూ జగన్నాధపురం సంతలో ఆగారు. షాపులు అన్ని కలియ తిరిగి వ్యాపారస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తనకు కావాల్సిన నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే అనే దర్పం లేకుండా సామాన్యుడిగా కొనుగోలు చేసి తీసుకువెళ్లారు.

## 19.9 తులాల బంగారం చోరీ

- కేసు నమోదు చేసిన పోలీసులు

**ఇల్లందు, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి :** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సింగరేణి ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న పెద్దపల్లి కుమారస్వామి ఇంట్లో చోరీ జరిగిన ఘటన శనివారం చోటు చేసుకుంది. ఇల్లందు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నివాసం ఉంటున్న సింగరేణి ఉద్యోగి పెద్దపల్లి కుమారస్వామి తన బంధువుల వివాహ నిమిత్తం ఈనెల 11న భూపాలపల్లి వెళ్లినట్టు తెలిపారు. శనివారం ఇల్లెందుకు వచ్చిన కుమారస్వామి కోడలు సరిత ఇంట్లోకి వెళ్ళగా ఇంటి పైరేకులతో పాటు గ్రిల్స్ డోర్ పగలగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు రెండు బీరువాలలో ఉన్న 19.9 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ. 5 వేల నగదు, ఏటీఎం కార్డ్స్ దొంగిలించినట్లు తెలిసిందన్నారు. చోరీ జరిగిన విలువ సుమారుగా 7.10 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. పెద్దపల్లి కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా భక్తుల ర్యాలీ



**ములకలపల్లి, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:** విశ్వ హిందు పరిషత్, భజరంగ్దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ జయంతిని పురష్కరించుకుని శనివారం ములకలపల్లిలో వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహించారు. స్థానిక హనుమాన్ టెంపుల్ వద్దనుండి శివాలయం, సాయిబాబా టెంపుల్ మీదుగా మాదారం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి మండల అధ్యక్షులు డాక్టర్ కారంపూడి సత్యనారాయణ రాజు, ఉపాధ్యక్షులు పువ్వాల శ్రీనివాసరావు, గొర్ల రాజు, అత్యంసాయి, బండారు శివ, శనగపాటి రవి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి ఆకలమరణం ధరిత్రికి తీరని లోటు

- సంతాపం తెలిపిన కాంగ్రెస్ నాయకుడు రాజేష్



**ములకలపల్లి, ఏప్రిల్ 12, ప్రజా జ్యోతి:** ఇంటిపేరునే వనజీవి గా మా ర్చుకున్న పద్మశ్రీ దరిపల్లి రామయ్య మృతి పట్ల కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ విచారం వ్యక్తం చేశారు. చెట్లనే ప్రాణంగా ప్రేమిం చిన వ్యక్తి వనజీవి రామయ్య మరణం ధరిత్రికి తీరని లోటని అన్నారు. కోటికి పైగా మొక్కలు నాటి, పద్మశ్రీ అవార్డు దక్కించుకున్న రామయ్య ఖ మ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరా ల కు చా టి చెప్పారని గుర్తు చేసారు. తన మనవరాళ్లకు సైతం మొక్కల పేర్లు పెట్టు కున్న నిజమైన ప్రకృతి ప్రేమికుడు రామయ్య అంటూ కొనియా డారు, వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## హనుమాన్ జయంతికి ప్రత్యేక పూజాలు చేసిన- కోరం సురేందర్-ఉమ



**టేకులపల్లి,ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని కొత్తతండా గ్రామం నందు హనుమాన్ జయంతి సందర్బంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్– ఉమా దంపతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవా నాయక్,వినయ్,బాలకృష్ణ,ముచ్చా సుధాకర్,సుఖ్య,భూక్యా సర్దార్,బానోత్ రవి,సుధీప్, తదితరులు పాల్గొన్నారు.

## నియమాలకు కట్టుబడి జీవితం గడపాలి

- సంతానం పట్ల బాధ్యతతో మెలగాలి
- జమాతే ఇస్లామిహింద్ మహిళా ప్రతినిధి తస్లిమ్



**ములకలపల్లి, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:** మానవులు సుఖంగా, శాంతివంతంగా జీవితం గడపాలంటే దైవ నియమావళిని అనుసరించాలని జమాతె ఇస్లామీ హింద్ మహిళా ప్రతినిధి (నాజిమా) తస్లీమ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని జగన్నాథపురంలో జరిగిన మహిళల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి మహిళ కుటుంబం, ముఖ్యంగా పిల్లల పట్ల బాధ్యత తీసుకోవాలన్నారు. వారు అమ్మాయిలైనా, అబ్బాయిలైనా వారిని క్రమశిక్షణతో పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వారి అలవాట్లు, స్నేహాలు మొదలైన వాటిపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. నేటి యాంత్రిక జీవితంలో మహిళలు తమ కుటుంబాలకు సరిపడ సమయాన్ని కేటాయించలేకపోతున్నారని, పిల్లల పెంపకంపై శ్రద్ధ తగ్గిపోతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మార్కులు, ర్యాంకుల మీదే ఎక్కువ దృష్టి పెట్టడంవల్ల నైతిక విలువలు నేర్పడానికి, కుటుంబంతో గడపడానికి సమయం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సృష్టిలో ప్రతి జీవి తనకు కేటాయించిన నియమాలను పాటిస్తూ ప్రశాంతంగా జీవిస్తుంటుందని, మానవులే క్రమాన్ని, క్షమశిక్షణను విస్మరించి ఇష్టానుసారం జీవిస్తున్నారని, ఇది అశాంతికి దారితీస్తోందని ఆమె పేర్కొన్నారు. ఇప్పటి జనాలు "నేను, నా కుటుంబం" అనే స్వార్థ దృక్పథంతో మాత్రమే ఆలోచిస్తూ సమాజం పట్ల తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని అన్నారు. జనన మరణాల మధ్య ఉన్న ఈ చిన్న జీవితాన్ని సద్వినియోగం చేసుకుంటే మనుష్య జీవితం అర్థవంతం అవుతుందన్నారు.జీవితంలో శాంతి, సంతోషం కావాలంటే, కుటుంబంలో మంచితనం నూరిపోసి, ప్రకృతిని ప్రేమిస్తూ, ప్రేమ, కరుణ, దయ వంటి సుగుణాలను పెంపొందించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు ఫౌజియా, ఫర్హానా, ఫాతిమా, హిబా అర్జుమంద్, సనా, నసీమా, రేష్మా, ఆశా, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస దరఖాస్తులు సెలవు దినాలలోను సేకరణ



**పాల్వంచ, ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి ) :** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల ఆర్థిక అభ్యున్నతి కోసం పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సెలవు దినాలలో (ఈనెల 12, 13, 14 తేదీలలో) కూడా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి తెలిపారు.ఈ పథకానికి సంబం ధించిన దరఖాస్తులను నింపి ఆన్లైన్ చేసిన తర్వాత అప్లికేషన్ తో పాటు లబ్ధిదా రు ఫోటో, ఆధార్ కార్డు, పాన్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ జత చేసి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ నందు సంబంధిత లబ్ధిదారులు నేరుగా అందించాలని తెలిపారు. ఇప్పటివరకు పాల్వంచ మండలంలో మొత్తం 947 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు చేయడానికి చివరి తేదీ:14.04.2025 కావున ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే వెంటనే దరఖాస్తు చేసి మండల పరిషత్ కార్యాలయంలో అందించాలని సూచించారు.

## పేద బ్రాహ్మణులకు నిత్యావసర వస్తువుల పంపిణి



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి ) :** రామాయణ పారాయణ సేవా సమితి, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న నిత్యావసర వస్తువుల నిరంతర పంపిణీ నెల వారి కార్యక్రమంలో భాగంగా శనివారం పేద బ్రాహ్మణులకు సత్యసాయి సేవా సమితి నందు నాగమణి, విజయలక్ష్మి, కొత్త రామలింగయ్య, వీ. శంకర రావు, ఆర్కే రామారావు చేతుల మీదుగా వారికి నిత్యవసర సరుకుల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా బ్రాహ్మనులు తమ సంతోషాన్ని, కృతజ్ఞతను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కోవూరు సంతోష్, వెలది శ్రీనివాస రావు తదితరులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు

- ములకలపల్లి ఎస్ఐ కిన్నెర రాజశేఖర్



**ములకలపల్లి, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని ములకలపల్లి ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని , జగన్నాధపురం లలో వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన చోదకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహన దారులకు చలన్ల విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపే వ్యక్తులు, మన కోసం కుటుంబం ఎదురుచూస్తుంది అని గుర్తుచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనదారులు పెండింగ్ చలన్లు లేకుండా కట్టుకోవాలని తెలిపారు. మండలం లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన, ట్రాఫిక్ నిబందనలు పాటించకపోయినా, మద్యం సేవించి వాహనాలు నడిపిన కఠినచర్యలు తిసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ములకలపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.